01ATP28_01ATP28.qxd 28-01-2025 PM 11:23 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 29 జనవరి 2025 పేజీలు : 04

# వైసీపీ గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన యాత్ర.. యువగళం

- తాడేపల్లిలో కూర్చుంటే పరిశ్రమలు రావు
- యువగళం పాదయాత్రకు రెండేళ్లైన సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత


మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం, జనవరి 28, ప్రభాత వార్త బ్యూరో**

సరిగ్గా రెండేళ్ల క్రితం నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర వైసీపీ గుండెల్లో రైళ్లు పరిగెతి_ంచిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆయన పాదయాత్ర చేపట్టిన రోజే వైసీపీ ఓటమి ఖాయమైందన్నారు. యువగళంకి రెండేళ్లు పూర్తైన సందర్భంగా ఆమె అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అరాచకాలతో.. అంతటా భయం, ఆందోళన కమ్ముకున్న సమయంలో యువగళం పాదయాత్ర అందరిలో ధైర్యం నింపిందన్నారు. 2023 జనవరి27న ప్రారంభమైన యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో విప్లవాత్మక మార్పుకు నాంది పలికిందన్నారు. 226 రోజుల్లో 3,132 కిలోమీటర్లు, 2,097 గ్రామాల్లో ప్రజలను నేరుగా కలిశారన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా, అప్పటి ప్రభుత్వం ఇబ్బందులు సృష్టించినా.. జనమే బలమై, తన పాదయాత్రను జైత్రయాత్రగా సాగించారు. రాళ్లు విసిరినా, దాడులు చేసినా, కేసులు పెట్టినా, బెదరకుండా పాదయాత్రను ముందుకు నడిపి, కూటమి విజయంలో కీలక పాత్ర పోషించారన్నారు. మొత్తం 97 నియోజకవర్గాల్లో పాదయాత్ర కొనసాగగా, 90చోట్ల టీడీపీ విజయం సాధించిందని గుర్తు చేశారు. రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గంలో సుమారు 9రోజుల పాటు పాదయాత్ర సాగిందన్నారు. అప్పుడు ఈ రెండు ప్రాంతాల్లో జరుగుతున్న అరాచకాల్ని, ప్రకాష్ రెడ్డి సోదరుల అక్రమాలపై గళమెత్తారన్నారు. జాకీ పరిశ్రమ వెనక్కు వెళ్లిపోవడం, మట్టి మాఫియా గురించి ఆయన చేసిన ప్రసంగాలు ప్రజల్ని ఎంతో ఆలోచింపజేశాయన్నారు. అధికారంలోకి వచ్చాక విద్యా వ్యవస్థలో సమూల మార్పులు చేపట్టి, రాష్ట్రాన్ని ఐటీ హబ్‌గా మార్చేందుకు అన్ని విధాలా లోకేష్ కృషి చేస్తున్నారని కొనియాడారు...తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుంటే పరిశ్రమలు ఎలా వస్తాయిగత ఐదేళ్లలో జగన్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుని నిద్రపోయారని.. ఒక ముఖ్యమంత్రే అలా ఉంటే పరిశ్రమలు ఎలా వస్తాయని ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రశ్నించారు. జగన్ తాడేపల్లిలో నిద్రపోతుంటే.. ఆయన ఎమ్మెల్యేలు వచ్చిన పరిశ్రమలను కమీషన్ల కోసం బెదిరించి.. రాష్ట్రం నుంచి వెళ్లగొట్టారన్నారు. జగన్ రెడ్డి నిర్వాకానికి అంధకారంలోకి వెళ్లిన పారిశ్రామిక రంగానికి నూతన వెలుగులు తీసుకురావడం కోసం సీఎం చంద్రబాబు రేయిం బవళ్ళు కష్టపడుతున్నారన్నారు. దావోస్, దక్షణ కొరియా వంటి దేశాల్లో పర్యటించి అన్ని రంగాలకు కలిపి రూ.11.77 లక్షల కోట్లు పెట్టుబడులు తీసుకొస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు దావోస్ పర్యటన విజయవంతమైందని.. దేశంలో అందరూ దీనిని కొనియాడుతున్నారన్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో ఏపీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని.. పరిశ్రమల స్థాపనకు ఎంతో అనుకూలంగా ఉందని వ్యాపార దిగ్గజాలు నమ్మడంతోనే పరిశ్రమల ఏర్పాటుకు మార్గం సుగమమైందన్నారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంగా ఐటీ మంత్రి నారాలోకేష్ శ్రమిస్తున్నారన్నారు. మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్, టాటా సంస్థల ఛైర్మన్ చంద్రశేఖరన్ వంటి ప్రపంచ దిగ్గజాలు సీఎం చంద్రబాబు విజన్ ను మెచ్చుకోవడం రాష్ట్రంలో పెట్టుబడి పెడతామని హామీ ఇవ్వడం... చంద్రబాబు విజన్ 2047 విజయాన్ని సూచిస్తోందన్నారు. ఒక్క జూమ్ కాల్‌తోనే ఆర్సెలార్ మిట్టల్ అండ్ నిస్పాన స్టీలు కంపెనీతో మాట్లాడి రాష్ట్రానికి రూ.1.46 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకొచ్చిన ఘనత నారా లోకేష్ కు దక్కిందన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పడుతున్న తపన చూస్తుంటే.. రాష్ట్రానికి బంగారు భవిషత్ కళ్ల ముందే కనిపిస్తోందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు...

# హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు వేగంగా చేపట్టాలి

- 36వ ప్యాకేజీ పనులు త్వరగా పూర్తి చేయాలి
- రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్



అధికారులతో సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ దృశ్యాలు

**ఉరవకొండ, జనవరి 28 ప్రభాతవార్త**

హంద్రీనీవా సుజల స్రవంతి (హెచ్ఎన్ఎస్ఎస్) కాలువ వెడల్పు పనులు వేగంగా చేపట్టాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు కింద 36వ ప్యాకేజీ, హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ హెచ్ఎన్ఎస్ఎస్ కింద మాల్యాల నుంచి జీడిపల్లి వరకు కాలువ వెడల్పు జరుగుతోందని, అందులో జంగిల్ క్లియరెన్స్ మొదలు కాగా, పనులు వేగంగా చేపట్టాలన్నారు. జంగిల్ క్లియరెన్స్ కు ముందు, పనులు చేసిన తర్వాత డ్రోన్ ద్వారా క్యాప్చర్ చేసి ఫోటోలు తీయాలని ఆదేశించారు. ఇందులో భాగంగా అవసరమైన భూసేకరణకు సంబంధించి పరిహారం చెల్లించేందుకై సిఎఫ్ఎంఎస్‌లో ఎక్కించాలని అధికారులను ఆదేశించారు. హెచ్ఎన్ఎస్ఎస్ కాలవ వెడల్పులో భాగంగా అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలన్నారు. భూ సేకరణ ఎక్కడి వరకు ఉందో అక్కడి వరకు పెడ్ మార్కింగ్ చేయాలని, ఎక్కడ సమస్యలు ఉన్నాయో అక్కడ పెడ్ మార్కింగ్ చేసి పనులు మొదలు పెట్టాలని తహసీల్దార్, సర్వే శాఖ అధికారులను ఆదేశించారు. హెచ్ఎన్ఎస్ఎస్ కింద 33, 34 ప్యాకేజీలలో కూడా జంగిల్ క్లియరెన్స్ చేయాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి నియోజకవర్గంలో, ఇతర చోట్ల అవసరమైన భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశించారు. ఈ సమావేశంలో కర్నూలు హెచ్ఎన్ఎస్ఎస్ సూపరింటెండెంట్ ఇంజనీర్ వరప్రసాద్, హెచ్ఎన్ఎస్ఎస్ ల్యాండ్ అక్విజేషన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జున, గుంతకల్లు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ నాయక్, కర్నూలు హెచ్ఎన్ఎస్ఎస్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఏపీ ఎస్పీడీసీఎల్ కళ్యాణదుర్గం ఆపరేషన్ ఈఈ శేషాద్రి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సంబంధిత తహసిల్దార్లు పాల్గొన్నారు.

# భూ దందాలపై పూర్తిస్థాయిలో విచారణ

- కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్న ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం - ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట, హాజరైన టిడిపీ నాయకులు

**కదిరి , జనవరి 28, ప్రభాతవార్త**

కులాన్ని, రాజకీయ పార్టీని అడ్డం పెట్టుకుని మోసాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించే పరిస్థితి లేదని బిజెపి నాయకుల పై ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళవారం కదిరి పట్టణంలోని మదనపల్లి రోడ్ లో ఉన్న పివిఆర్ ఫంక్షన్ హాల్ లో కదిరి మున్సిపాలిటీలోని వార్డులకు చెందిన టీడీపీ నాయకులతో ఆత్మీయసమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే కందికుంట ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు,. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలో గత ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా ప్రభుత్వ భూములు కాజేసి, పేదలను మోసం చేసి , నకిలీ పట్టాల సృష్టించి, ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమాలు లేఔట్లు వేశారన్నారు. తాను ఎమ్మె ల్యేగా గెలుపొందిన వెంటనే అక్రమ లేఔట్ లో తొలగించి, అనుమతి లేని అక్రమ కట్టడాలను కూల్చివేస్తే, వ్యక్తిగత కక్షతోనే తమ లేఔట్లను తొలగించారని ఆరోపణలు చేశారన్నారు. తప్పు చేసిన వారు తాము చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు కులం, మతాన్ని అడ్డుపెట్టుకొని మాట్లాడుతూ డబ్బు కోసమే ఎమ్మెల్యే ఇలా చేస్తున్నారని తనపై నిందలు వేశారన్నారు. ఊరుకోసం, భావితరాల భవిష్యత్ కోసమే అక్రమ లేఔట్లను తొలగించామన్నారు. అక్రమాలు, తప్పులు చేసినప్పుడు వారికి కులం మతం కనపడలేదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. కొందరు ఎమ్మార్పీఎస్ నాయకులు ధర్నా చేశారని, వారు ఒకసారి ప్రజల మధ్యకు వచ్చి మాట్లాడితే నాయకుడని చెప్పుకుని తిరిగే ఆ వ్యక్తి చేసిన మోసాలు తెలుస్తాయన్నారు. ప్రజల మేలు కోసం ధర్నాలు చేస్తే బాగుం టుందన్నారు. ఎన్నికల ముందు చాలామంది కౌన్సిలర్లు టిడిపిలోకి చేరుతామని చెప్పిన తాను తీసుకోలేదని, వారు చేసిన తప్పు తాను మోయలేక పార్టీలోకి తీసుకోలేదన్నారు. కొందరు వైసీపీ నాయకుల్ని మాత్రమే టిడిపిలోకి చేర్చుకున్నామని, చేర్చుకునేటప్పుడు వారికి తగిన గుర్తింపు గౌరవం ఇస్తామని హామీ ఇచ్చిన తర్వాతే పార్టీలోకి చేర్చుకున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తను నడుచుకుంటున్నా నన్నారు. టిడిపిలో ఎప్పుడు వ్యతిరేక భావాలు, మనస్తత్వం కలిగిన కొంతమంది మాత్రమే తమను పట్టించుకోవడంలేదని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఇలాంటివారు ప్రతి పార్టీలో ఉండడం సర్వసాధారణం అన్నారు. పార్టీలో పనిచేసే ప్రతి నాయకుడికి,కార్యకర్తకు పార్టీలో తగిన గుర్తింపు, సముచిత స్థానం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మున్సిపాలిటీలో కొన్ని వార్డులలో పార్టీ సంప్రదాయ ఓట్లు కారణంగా మెజార్టీ వస్తున్నదని, మిగిలిన వార్డులో ఎందుకు మెజార్టీ రావడం లేదో ఆ వార్డులో ఉన్న నాయకులే బేరీజు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. పార్టీలో యువ రక్తాన్ని నింపుదామని, ప్రతి ఒక్కరు నాయకత్వ లక్షణాలను అలవర్చుకుంటేనే పార్టీకి, ఊరికి మంచిదన్నారు. కదిరిలో తను ఐదు ఎన్నికల్లో పోటీ చేశానని, నాయకులపై తనకు ఒక స్పష్టత ఉందన్నారు. కొన్ని చోట్ల టిడిపికి బలం ఉంటుందని, మరికొన్నిచోట్ల వైసిపికి బలం ఉండడం సహజమని, మనకు బలం లేని చోట ఓట్లను పెంచుకునేలా, మెజార్టీ తెచ్చుకునేలా కసిగాప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. పార్టీలో ఎవరు శాశ్వతం కాదని, ప్రజల్లో ఆదరణ ఉన్నవాడే నాయకుడుగా నిలుస్తాడన్నారు. తను గెలిచిన తర్వాత తమను తాస్కారం చేస్తున్నామని చెబుతున్నారని, అది తాస్కారం చేయడం కాదని, పార్టీని ప్రజల్లో బలం పెంచుకోవాలని హెచ్చరించడం అన్నారు. అధికారులకు రాగానే తాము ఏమి చేసుకోవాలన్న ఆలోచన చేస్తారే గాని, ప్రజలకు ఏమి చేద్దామని ఆలోచన చేయడం లేదన్నారు. ఊరి బాగుకోసం, ప్రజలకు మేలు చేయాలన్న ఉద్దేశంతో, నిబద్ధతతో రాజకీయాలు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. సంపాదించుకోవడానికి కూడా ఒక పద్ధతి ఉంటుందన్నారు. పార్టీ నాకేం చేసింది అని చెప్పడం కన్నా తను పార్టీకి ఏమి చేశానని ఒకసారి ఆలోచన చేయాలన్నారు. పట్టాల పేరుతో పేదలకు జరిగిన మోసాల పై పూర్తిస్థాయిలో విచారణ జరిపిస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకుంటూ పోతామని చెబితే, వైసిపి నాయకులు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా చంద్రబాబు చేతులెత్తేసారని చెప్పడం హాస్యస్పదంగా ఉందన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలు చేస్తున్న విషయం ప్రజలందరికీ తెలుసునని వైసిపి నాయకులు గ్రహించాలని ఎమ్మెల్యే హితవు పలికారు. అనంతరం ఎమ్మెల్యే వార్డుల ముఖ్య నాయకులతో సమావేశమై, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, కౌన్సిలర్లు ఆల్పా ముస్తఫా, సావిత్రమ్మ, ఎం ఎన్ ఫయాజ్, రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు పర్వీన్ భాను, అధ్యక్షులు కొమ్మినేని సిఎండి ఇస్మాయిల్, పాలవల అనిల్ కుమార్ రెడ్డి, కె ఎస్ బహువుద్దీన్, రాజశేఖర్ బాబు, కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దుర్గం మున్సిపాలిటీలో మరోసారి భగ్గుమన్న విభేదాలు

- మంగళవారం జరిగిన సాధారణ సమావేశానికి సగం మంది కౌన్సిలర్లు డుమ్మా... - మున్సిపల్ ఛైర్మన్ పొరాళ్ల శిల్ప ఏకపక్ష నిర్ణయాలే విభేదాలకు కారణం అంటున్న కౌన్సిలర్లు... - ఛైర్మన్ పద్ధతి మార్చుకోకపోతే అవిశ్వాస తీర్మానానికి వెనకాడం - అసమ్మతి కౌన్సిలర్లు హెచ్చరిక....


సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్లు

**రాయదుర్గం, జనవరి 28 ప్రభాతవార్త:**

రాయదుర్గం పట్టణ మున్సిపాటీలో ఛైర్మెన్ కౌన్సిలర్ల మధ్య విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. మంగళవారం ఛైర్మన్ పొరాళ్ల శిల్ప అధ్యక్షతన జరిగిన సాధారణ సమావేశానికి సగం మంది కౌన్సిలర్లు హాజరు కాకపోవడంతో సర్వత్ర చర్చినీయాసమైంది 11 గంటలకి ప్రారంభం కావాల్సిన మున్సిపల్ సాధారణ సమావేశం 12 గంటలైనా ప్రారంభం కాలేదు అనంతరం 17 మంది హాజరు కావడంతో సమావేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా 28వ వార్డు కౌన్సిలర్ పి.గోవిందరాజులు పట్టణంలోని పనుల సమస్యలను దృష్టికి తీసుకువచ్చారు, అవసరమైన పనులకు నిధులు కేటాయిస్తూ వృధాగా దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. అజెండాలోని మూడు ఆరు అంశాలను వాయిదా వేసి మిగతా వాటిని ఆమోదించినట్లు కౌన్సిల్ తీర్మానించింది. వైసిపి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 16 మంది కౌన్సిలర్లు ఎమ్మెల్యేని కలిసి శుభాకాంక్షలు తెలపడంతో అప్పటినుండి ఛైర్మన్ వర్గానికి మిగతా కౌన్సాలర్లకు విభేదాలు నడుస్తునే ఉన్నాయి. మంగళవారం సమావేశం సందర్భంగా మరోసారి బగ్గుమన్నాయి గత ఆరు నెలలుగా ఇద్దరు వైస్ ఛైర్మన్ లు వలీ భాషా, గొల్ల శ్రీనివాసులు కౌన్సిలర్లు రామకృష్ణారెడ్డి, బండి అజయ్, ఛైర్మన్ వ్యవహారంపై బహిరంగంగా విమర్శిస్తున్నరు, సమావేశం అజెండాను తమ ఇంట్లోనే తయారు చేసుకొని వస్తున్నారని కౌన్సిలర్లను సంప్రదించకుండా సొంత నిర్ణయాలు తీసుకొని సమావేశానికి రమ్మంటే ఎలా అంటూ ప్రశ్నించారు. కౌన్సిల్ ఏర్పాటైనప్పటి నుండి మా వార్డులో ఒక్క అభివృద్ధి పని కూడా చేపట్టలేదని కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఛైర్మన్ తమ పద్ధతి మార్చుకోకపోతే అవిశ్వాస తీర్మానం పెట్టడానికి కూడా వెనకాడమని వారు హెచ్చరించారు.

# మన జీవితం ఇతరుల కోసం జీవించడానికే

- ఎ ఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ వై.వి.మల్లారెడ్డి
- వై.వి.మల్లారెడ్డిని ఘనంగా సన్మానించిన ఆర్‌డిటి ముఖ్యులు అన్నే ఫెర్రర్, మాంఛో ఫెర్రర్, విశాలా ఫెర్రర్



సమావేశంలో వై.వి.మల్లారెడ్డిని సన్మానిస్తున్న ఆర్‌డిటి ముఖ్యులు అన్నే ఫెర్రర్, మాంఛో ఫెర్రర్, విశాలా ఫెర్రర్ తదితరులు


సమావేశంలో మాట్లాడుతున్న వై.వి.మల్లారెడ్డి



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రముఖులు


సమావేశానికి హాజరైన సభికులు

**అనంతపురం, జనవరి 28 ప్రభాతవార్త బ్యూరో**

మన జీవితం ఇతరుల కోసం జీవించడానికే అని ఆర్‌డిటి వ్యవస్థాపకులు మాంఛో ఫెర్రర్, అన్నే ఫెర్రర్ ఎప్పుడూ చెబుతుండేవారని వారి ఆశయాలు ఆలోచనల మేరకు పనిచేస్తూ సమాజాభివృద్ధికి కృషి చేశానని ఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ వై.వి.మల్లారెడ్డి వెల్లడించారు. ఫాదర్ ఫెర్రర్ కుటుంబం తనకు ఎంతగానో అండగా నిలబడ్డారని జీవించాలనే తపన ఫెర్రర్ వల్లే లభ్యమైందని ఆయన వెల్లడించారు. స్వచ్ఛంద సంస్థల్లో పనిచేసి 50 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ఆర్‌డిటి, ఎఎఫ్ ఎకాలజీ సంస్థలు సంయుక్తంగా మంగళ వారం రాత్రి స్థానిక పంగల్ రోడ్డు లోని ఆర్‌డిటి స్కూల్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. వై.వి.మల్లారెడ్డి గత 50 ఏళ్ళలో స్వచ్ఛంద సంస్థల తరపున వై.వి.మల్లారెడ్డి చేసిన సేవలు, అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేస్తూ ప్రముఖ వ్యక్తులు రాసిన ఒక పుస్తకాన్ని ఈ సందర్భంగా ఆర్‌డిటి వ్యవస్థాపకుల్లో ఒకరైన అన్నే ఫెర్రర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈ నాడు దినపత్రిక ప్రధాన సంపాదకులు నాగేశ్వరరావు, ఆర్‌డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మాంఛో ఫెర్రర్, విశాలా ఫెర్రర్, ఎపి మహిళాభివృద్ధి సొసైటీ వ్యవస్థాపకులు జి.ఎస్.రెడ్డి, స్వచ్ఛంద సంస్థల్లో పనిచేస్తున్న విదేశీ ప్రతినిధులు పాండ్స్, పీటర్, కదలిక ఎడిటర్ ఇమాం తదితరులు పాల్గొన్నారు. ఆర్‌డిటి స్కూల్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున వివిధ ఎన్‌జీఓ ప్రతినిధులు, అభిమానునలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎ ఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ వై.వి.మల్లారెడ్డి మాట్లాడుతూ చాలామంది జీవించడం అన్నది సంపాదించడానికి, పిల్లలకు ఆస్తులను కూడబెట్టడం లాంటిదని అనుకుంటుంటారు. అయితే మన జీవితం ఇతరుల కోసజం జీవించడానికే అని ఫాదర్ ఫెర్రర్ చెప్పడంతో పాటు ఆచరణలో చేసి చూపిపంచారన్నారు. ఫాదర్ ఫెర్రర్ వల్లే నాలో మానవత్వం మొగ్గ తొడిగిందని, ప్రేమ, అభిమానం ఆయన వద్దే నేర్చుకున్నానని, ఫాదర్ ఫెర్రర్ ఎప్పుడూ ఎదుటి వారిని గౌరవించేవారని ఎవరినీ నొప్పించే వారు కాదని, ఆయన వల్లే కృతజ్ఞతా భావంనేర్చుకున్నానన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కృతజ్ఞత లేకపోవడం వల్లే అరాచకాలు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తాను అమెరికాకు వెళ్ళినప్పుడు దలైలామా రెండు మాటలు చెప్పాడని మనుషులు ప్రేమించేందుకే సృష్టించబడినారని వినియోగించుకునేందుకే వస్తువులు సృష్టించారని అభిప్రాయపడ్డారన్నారు. అయితే ప్రస్తుత సమాజంలో మనుషుల కంటే వస్తువులపైనే ప్రేమ ఎక్కువైందని, సెల్ ఫోన్ ఇవ్వలేదని తండ్రినే హత్యచేసిన ఒక వార్త చూసినట్లు ఆయన చెప్పారు. తన సతీమణి డోరిన్ రెడ్డి కుమారుడు భరత్, సంధ్యల సహకారం ఎంతో వుందని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ఈ నాడు దిన పత్రిక ప్రధాన సంపాదకులు నాగేశ్వరరావు తన ప్రసంగంలో వెనుక బడిన అనంతపురం జిల్లాలో ప్రభుత్వాలకు పోటీగా ఆర్‌డిటి సంస్థ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల నుంచి మన్ననలు పొందిందన్నారు. జిల్లాలో స్వచ్ఛంద సంస్థల తరపున వై.వి.మల్లారెడ్డి, బబ్లూ మేరీ లాంటి వారెందరో సమాజ సేవా కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు చేసి మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. ఆర్‌డిటి వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అనంతపురానికి గాంధీజీ లాంటి వారని కొనియాడారు. ఎక్కడో స్పెయిన్‌లో పుట్టి కరువులకు నిలయమైన అనంతపురం జిల్లాలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. పాదర్ ఫెర్రర్‌తో కలసి వై.వి.మల్లారెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఆర్‌డిటి వ్యవస్థాపకుల్లో ఒకరైన విశాలా ఫెర్రర్ తమ ప్రసంగాల్లో వై.వి.మల్లారెడ్డి కుటుంబంతో తమకున్నా అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. ఫాదర్ ఫెర్రర్‌తో కలసి వై.వి.మల్లారెడ్డి, డోరిన్‌రెడ్డి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని సంస్థ ప్రగతికి కృషి చేశారని ఒక కుటుంబంలా మెలిగామని జిల్లాలో మల్లారెడ్డి సేవలు అభినందనీయమని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మానవతా రక్తదాతల బృందం కన్వీనర్ అమర్‌నాథరెడ్డి, ఎస్.ఎం.భాషా, డాక్టర్ గేయానంద్, డాక్టర్ ప్రసూన, డాక్టర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# అనంత హార్టికల్చర్ కాంక్లేవ్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, జనవరి 28 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లాలో మొట్టమొదటిసారి నిర్వహించే "అనంత హార్టికల్చర్ కాంక్లేవ్"ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ నిర్వహణపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 31వతేదీన నగరంలోని ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో ఐడి లిక్కర్‌కు సంబంధించి న్యూ పాలసీలో భాగంగా నవోదయం కార్యక్రమం నిర్వహించనున్నామని ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొననున్నారని ఈ నేపథ్యంలో ఈ నెల 31వతేదీన జరగాల్సిన అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ కార్యక్రమాన్ని వాయిదా వేయడం జరిగిందన్నారు. హార్టికల్చర్ కాంక్లేవ్ కార్యక్రమాన్ని ఎప్పుడు నిర్వహిస్తామనేది త్వరలో తెలియచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహించేందు కోసం వివిధ కమిటీలు ఏర్పాటు చేశామని జిల్లా అధికారులకు డ్యూటీలు వేయడం జరిగిందన్నారు. దాని ప్రకారం అధికారులు చక్కగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మంచి వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. అనంత బ్రాండ్‌ను ఇనుమడించేలా కార్పోరేట్ స్థాయిలో అధికారులు తమకు అప్ప గించిన విధులను నిర్వహించాలని కలెక్టర్ తెలియచేశారు. ఈ సమా వేశంలో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిప్యూటి కలెక్టర్ మల్లికార్జున, ఆర్డీఓ కేశవనాయుడు, సిపిఓ అశోక్‌కుమార్, స్కిల్ డెవలప్ మెంట్ జిల్లా అధికారి ప్రతాప్‌రెడ్డి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఉమా మహేశ్వరమ్మ, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిఆర్‌డిఎ పిడి ఈశ్వరయ్య, జెడ్‌పి డిప్యూటి సిఇఓ వెంకట సుబ్బయ్య, మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున, డిటిసి వీర్రాజు, సివిల్ సప్లై డిఎం రమేష్‌రెడ్డి మార్కెటింగ్ ఏడి సత్యనారాయణచౌదరి, డిఔఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, పరిశ్రమలశాఖ ఏడి రాజశేఖర్‌రెడ్డి, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, ఉద్యానశాఖ అధికారి పల్లవి, ఆయా శాఖల అధికారులు, ఉద్యానశాఖ అధికారులు, హెచ్ఈఓలు పాల్గొన్నారు.


హాజరైన అధికారులు

## ఎన్‌టిఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ పకడ్బందీగా చేపట్టాలి

## మాతా శిశు మరణాలపై సమీక్ష సమావేశం

4 >>

03ATP27_03ATP27.qxd 28-01-2025 PM 11:57 Page 1



# జిల్లా కలెక్టర్‌కే బురిడీ...!

## నిబంధనలు పొందుపర్చకుండా ఫైల్‌ను అప్రూవల్ చేయించిన వైనం - పక్క వార్డెన్లను కాదని దూర ప్రాంతంలోని వార్డెన్‌కు నార్పల హాస్టల్ బాధ్యతలు అప్పగింత నెల తర్వాత ఆలస్యంగా వెలుగులోకి

## ఇది అనంతపురం జిల్లా సోషల్ వేల్ఫేర్ అధికారుల తీరు

అనంతపురం న్యూటౌన్, జనవరి 28 ప్రభాతవార్త

ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా ఫైల్స్‌ను తయారు చేసి జిల్లా కలెక్టర్‌కు పంపించాల్సిన బాధ్యత ఆయా శాఖల జిల్లా ఉన్నతాధికారులపై వుంది. కానీ సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారులు ఫైల్‌లో నిబంధనలు ౖన వార్డెన్లను కాదని దూర ప్రాంతంలోని వార్డెన్‌కు నార్పల ఎస్సీ బాయ్స్ హాస్టల్ ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించేందుకు జిల్లా కలెక్టర్‌నే బురిడీ కొట్టించి అప్రూవల్ చేయించడం గమనార్హం. అనంతపురం జిల్లా తాడిపత్రి డివిజన్ పరిధిలోని నార్పల ఎస్సీ బాయ్ ్స హాస్టల్ వార్డెన్‌గా పనిచేస్తున్న విజయ్‌కుమార్‌ను డిప్యూటేషన్ మీద శ్రీ సత్యసాయి జిల్లాకు బదిలీ చేస్తూ సోషల్ వేల్ఫేర్ డైరెక్టర్ గత నెలలో ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆ హాస్టల్ ఇన్‌చార్జ్ బాధ్యతలను అక్కడే పక్కనే ఉన్న ఎస్సీ గర్ల్స్ హాస్టల్ వార్డెన్‌కు ఇవ్వాలి. లేదా సమీపంలోని శింగనమల, బుక్కరాయ సముద్రం ఎస్సీ హాస్టల్స్ వార్డెన్లకు ఇవ్వాలన్నది ప్రభుత్వ నిబంధన వుంది. కనీసం ఆ ముగ్గురు వార్డెన్లకు ఇన్‌చార్జ్ బాధ్యతలు కావాలా? వద్దా? అన్నది జిల్లా కార్యాలయం అధికా రులు రాతపూర్వరంగా విల్లింగ్ తీసుకోవాలనే నిబంధన కూడా వుంది. ఆ ముగ్గురు వార్డెన్లు విల్లింగ్ లేదని రాసిస్తే అప్పుడు జిల్లా అధికారి (డీడీ) మరొక వార్డెన్‌తో విల్లింగ్ అని రాతపూర్వకంగా లెటర్ తీసుకొని దాని ప్రకారంగా జిల్లా అధికారి అనుమతితో క్లర్క్ నిబంధనలు అన్ని పొందు పరుస్తూ ఫైల్‌ను తయారు చేసి సూపరింటెండెంట్‌కు పంపించాలి. ఆయన ఆ ఫైల్‌లో నిబంధనలు అన్ని కరెక్టుగా ఉన్నాయా? లేదా? అని పరిశీలిం చి..సరిగ్గా నిబంధనలు పొందుపర్చకపోతే పొందుపరిచి తర్వాత జిల్లా అధికారి (డీడీ)కి పంపించాలి. అప్పుడు ఆ అధికారి కూడా ఫైల్‌ను పరిశీలి ంచి...నిబంధనలు అన్ని ఉన్నాయా? లేదా? ఒకటికి రెండు సార్లు పరిశీలించి, అన్ని నిబంధనలు ఖచ్చితంగా పొందుపర్చారని గమనించిన తర్వాత అప్రూవల్ కోసం జిల్లా కలెక్టర్‌కు పంపించాల్సి వుంది. కానీ ఆ జిల్లా అధికారి తన సామాజిక వర్గానికి చెందిన భాస్కర్‌రెడ్డికి నార్పల హాస్టల్స్ ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించడానికి సమీపంలోని ఆ ముగ్గురు వార్డెన్లను విల్లింగ్, నాట్ విల్లింగ్ అని అడగకుండా, నాట్ విల్లింగ్ ఇచ్చినట్లు రాతపూర్వకంగా రాయించుకోకుండా...ఫైల్‌లో ఎలాం టి ప్రభుత్వ నిబంధనలు పొం దుపర్చకు ండా జిల్లా కలెక్టర్‌ను బురిడీ కొట్టించి ఫైల్స్‌ను అప్రూవల్ చేయించి విజిలెన్స్ కేసు ఉన్న వార్డెన్ భాస్కర్‌రెడ్డికి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగిస్తూ గత నెలలోనే ఉత్తర్వులు జారీ చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చి ంది. అలాగే తాడిపత్రి ఎఎస్‌డబ్ల్యూఓ ద్వారా ప్రతిపాదన తెప్పించుకొని ఆ విధంగా ఉత్తర్వులు ఇవ్వాలనే నిబంధన కూడా వుంది. కానీ ఆ విధంగా కూడా చేయకపోవడం గమనార్హం. అయితే ఆ ఎఎస్‌డబ్ల్యూఓ ఆ ఉత్తర్వులను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆ ము గ్గురు వార్డెన్లను కూడా నార్పల ఎస్సీ బాయ్స్ హాస్టల్ ఇన్‌చార్జ్ బాధ్య తలు కావాలా? వద్దా? అని విల్లింగ్ గాని నాట్ విల్లింగ్ గాని జిల్లా కార్యాల యం అధికారులు అడగకపోవడం పలు విమ ర్శలకు దారి తీస్తుంది. దీనిని బట్టి చూస్తే ఆ జిల్లా అధికారి కేవలం తన సామాజి కవర్గానికి చెందిన వార్డెన్‌కు నార్పల హాస్టల్ ఇన్‌చార్జ్ బాధ్య తలు అప్పగిం చడానికే జిల్లా కలెక్టర్‌ను సైతం బురిడీ కొట్టించినట్లు స్పష్టంగా అర్థం అవుతోంది. ఈ ఉత్తర్వుకు సంబంధి ంచిన నోట్ ఫైళ్ళలో సంబంధిత సూపరి ంటెండెంట్ సంతకం లేకపో వడం విశేషం. గతంలో సోషల్ వెల్ఫేర్‌లోనే హాస్టల్ ఇన్‌చార్జ్ బాధ్యతలు ఇవ్వాలంటే పక్కన వార్డెన్లతో విల్లింగ్ నాట్ విల్లింగ్ అని రాతపూర్వకంగా రాయించుకొన్న తర్వాతనే ఇన్‌ఛార్జ్ బాధ్యతలను అప్పగించేవారు. అధికా రులు ఒక సారి గత ఫైల్స్‌ను పరిశీలిస్తే తెలుస్తుంది. అయితే దీనిపై జిల్లా కలెక్టర్, సోషల్ వేల్ఫేర్ డైరెక్టర్ విచారణ చేయిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం వుంది. కానీ దీనిపైన ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే.




అనంతపురం జిల్లా సోషల్ వెల్ఫేర్ జిల్లా కార్యాలయం

# ప్రాథమికోన్నత పాఠశాలలపై వివక్షత వద్దు..నల్లపల్లి విజయభాస్కర్

## రాష్ట్ర అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్

అనంతపురం న్యూటౌన్, జనవరి 28 ప్రభాతవార్త

ప్రభుత్వం 117 జీవో రద్దు చేసే క్రమంలో ప్రాథమికోన్నత పాఠశాలల పట్ల విద్యాశాఖ ఉన్నత అధికారులు వివక్షత ప్రదర్శిస్తున్నారని ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయభాస్కర్ మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. విద్యార్థుల సంఖ్య 30 దాటిన ప్రాథమికోన్నత పాఠశాలలను కొనసాగిస్తామని చెప్పి ప్రస్తుతం మూడు కిలోమీటర్ల దూరంలోని ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయడం సరైనది కాదని అన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలు తెలుసుకోకుండా అవగాహన రాహిత్యంతో అధికారులు తీసుకున్న నిర్ణయాల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోంది అని అన్నారు. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను తెలుసుకోవడానికి క్షేత్ర పరిశీలన చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రాథమికోన్నత పాఠశాలలు విలీనం చేసే సందర్భంలో ఉన్నత పాఠశాలలకు "స్కూల్ టు స్కూల్ ఖిఖిదూరాన్ని లెక్కించకుండా విద్యార్థుల నివాస ప్రాంతాల నుండి దూరాన్ని లెక్కించాలని, చాలా ప్రాథమికోన్నత పాఠశాలలకు ఇతర ఆవాస ప్రాంతాల నుండి విద్యార్థులు పాఠశాలలకు వస్తున్నారన్న విషయాన్ని అధికారులు గుర్తించాలన్నారు.



నల్లపల్లి విజయభాస్కర్..

# సవితా సమాజం ప్రజలకు ఎస్సీ, ఎస్టీ సౌలభ్యాలు కల్పించాలి

బళ్లారి, జనవరి 28, ప్రభాతవార్త;

సమాజంలో క్షౌర వృత్తిని కులవృత్తిగా స్వీకరించి ప్రజలకు సేవలందిస్తుండడంతో పాటు శుభకార్యాలకు నాదస్వరం, మేళతాళాల వాయిద్యాలు వినిపించే సవితా సమాజం ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు అందజేస్తున్న సౌలభ్యాలను కల్పించాలని సవితా సమాజం అధ్యక్షులు శేఖన్న తెలిపారు. స్థానిక పత్రికాభవన్‌లో మంగళవారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన సవితా సమాజాన్ని కేటగిరి 2ఏగా ప్రభుత్వం చేర్చింది. అయితే ఇందులో 108 కులాలు ఉన్నట్లు, కొన్ని ప్రబలమైన కులాలు ఉన్నాయని, అయితే అనేక విధానాలుగా క్షౌర వృత్తిని చేపట్టిన సవితా సమాజం ప్రజలతో పాటు కుమ్మరులు, మడివాళరు సామాజిక న్యాయం నుంచి వంచితులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వెనుకబడిన తమ సమాజం ప్రజలను గుర్తించి షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు ఇస్తున్న సౌలభ్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. వెనకబడిన తరగతులు, అల్పసంఖ్యాకుల వర్గాల ప్రజలకు అందజేస్తున్న కనీస సౌలభ్యాలు కూడా తమకు దక్కడంలేదని చెప్పారు. ఎన్నికల సమయాల్లో రాజకీయ పార్టీలు తమను ఉపయోగించుకుని అధికారంలోకి వచ్చాక నిర్లక్ష్యం చేస్తున్నారని

ఫిబ్రవరి 4వ తేదీన జిల్లా కేంద్రంలో జిల్లా యంత్రాంగంచే శ్రీ సవితామహర్షి జయంతి కార్యక్రమం జరుగుతున్నదని తెలిపిన ఆయన, బళ్లారి జిల్లా నలుమూలల నుంచి కార్యక్రమానికి హెచ్చుస్థాయిలో తమ కుటుంబ సభ్యులతో విచ్చేసి కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈసారి సవితా జయంతి మంగళవారం రోజు జరుగుతుండడం శుభదాయకమని, పవిత్ర దినంగా నాయిబ్రాహ్మణులు పాటించే దినం రోజునే జయంతి కార్యక్రమం జరుగుతుండడం తమ సమాజం ప్రజలకు మంచి జరగాలన్న ఉద్దేశ్యంతో ఆరోజు ఉదయం 9;30 గంటలకు కుంభ కలశాల ద్వారా ఊరేగింపు ప్రదర్శన మహిళల ద్వారా చేపట్టడం జరుగుతుంది. స్థానిక మున్సిపల్ జూనియర్ కాలేజీ మైదానం నుంచి నగరంలోని ప్రముఖ రోడ్లలో ఊరేగింపు ప్రదర్శన జరుగుతుందని, జోళదరాశి దొడ్డనగౌడ రంగ మందిరంలో మధ్యాహ్నం 12 గంటలకు వేదిక కార్యక్రమంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు పురస్కారాలు, సమాజసేవలో పాల్గొన్న సీనియర్ నాయకులకు సన్మానం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని క్షేత్రాల ఎమ్మెల్యేలు, విధాన పరిషత్ సభ్యులు, స్థానిక నగరపాలికె సభ్యులు హాజరవుతారని వెల్లడించారు. ఈ సందర్భంలో సవితా సమాజం రాష్ట్ర కార్యవర్గ సమితి సభ్యులు హెచ్.తిప్పన్న, జి.నాగేంద్ర, ఆర్.శేఖన్న, నగరాధ్యక్షులు ఉమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, జి.కృష్ణమూర్తి, ఎం.అనిల్, తిప్పేస్వామి, ఎం.వెంకటేష్, సమాజం నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.



పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న సవితా సమాజం నాయకులు

# గార్లదిన్నెలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

గార్లదిన్నె, జనవరి 28ప్రభాత వార్త:

గార్లదిన్నె మండలకేంద్రంలోని స్థానిక వ్యవసాయ కార్యాలయం నందు మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వ హించారు.. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ,వ్యవసాయ సహాయ సంచాలకులు యం. రవి మరియు మండల వ్యవ సాయ అధికారి పి.సోమశేఖర్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరమ్మ మాట్లాడు తూ రైతులకు రబీ ఈ పంట నమోదు చేయించుకోవాలని సూచించారు.. ప్రభుత్వం కందులు క్వింటాకు మద్దత్తు ధర 7550/ రూపాయలతో ప్రభుత్వం తరుపున కొనుగోలు చేయ దం జరుగుతుందన్నారు..కాబట్టి రైతులకు బయట వ్యాపారస్తులకు తక్కువ ధరకు అమ్మకుండ మద్దతు ధరకు ప్రభుత్వంకి అమ్మేలా చూడలని తెలిపారు..ప్రభుత్వం రైతుల కోసం మద్దతు కేంద్రాలు ఏర్పాటు చేసింది కాబట్టి ఒక ఎకరాకు 2.5 క్వింటాలు చొప్పున ఈ పంట నమోదు మరియు ఈకెవైసి (బయో మెట్రిక్) చేసుకున్న ప్రతి రైతు ప్రభుత్వానికే మద్దతు ధరకే కందులు అమ్మాలని కోరారు..కందులలో పుల్లలు, రాళ్ళు లేకుండా బాగ జల్లెడ పట్టి ఆరబెట్టి తేమ శాతం 12 కంటే తక్కువగా ఉండేలాచూసుకోవాలన్నారు..ఈ కార్యక్రమంలో ఏఈఓ స్రవంతి, ఏపీ మార్క్ఫెడ్ సిబ్బంది, రైతు సేవా కేంద్రం సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు..

# ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా...? కలెక్టర్ గారు స్పందించండి..

నార్పల: జనవరి28 ప్రభాతవార్త:

నార్పల మండల కేంద్రం లోని నార్పల,గూగూడు ప్రధాన రహదారిలో స్పీడు బ్రేకర్లు లేని కారణంగా రోడ్డు ప్రమాదలు విపరీతంగా జరుగుతున్నాయి.ఈ రోడ్డు ప్రమాదంలో సుల్తాన్ పేటకు చెందిన ఇద్దరు వ్యక్తులు యనమల రంగారెడ్డి.పుల్లా వెంకట లక్ష్మమ్మ అనే ఇద్దరు చనిపోయారు.సుల్తాన్ పేట ఊరు చివర టీటీడీ కల్యాణ మండపం నుండి నార్పల గాంధీ సర్కిల్ కూతలేరు వంక వరకు ఎలాంటి రోడ్డు నియంత్రికలు లేక పోవడం వల్ల రోడ్డు ప్రమాదలు జరిగి ప్రజల ప్రాణాల మీదకు వస్తోంది .ముఖ్యంగా బాలుర ఉన్నత పాఠశాల, పంచాయతీ కార్యాలయం, గ్రంధాలయం,తహసీల్దార్ కార్యాలయం,మండల విద్యాధి కారి కార్యాలయం, చిన్నారుల ఎలిమెంటరీ స్కూల్, బాలికల కాస్తూరిబాయ్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ కార్యాలయం, పశువుల ఆసుపత్రి, బాలికల ఉన్నత పాఠశాల వంటివి ప్రభుత్వ కార్యాలయాలు ఎన్నో ఉన్న ఈ ప్రధాన రెండు లైన్ల రహదారిలో ఎక్కడా కూడా స్పీడు బ్రేకర్లు లేవు. ఈ కారణంగా ఈ ప్రాంతంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగు తున్నాయి.ఇప్పటికే ఇద్దరు ప్రాణాలు హరీమ్ అన్నాయి.ఈ ప్రాంతంలో ఇసుక ట్రాక్టర్లు,మట్టి ట్రాక్టర్లు,టిప్పర్లు,ఆటోలు, జేసీబీలు,ప్రయివేట్ వాహనాలు,ద్విచక్ర వాహనాలు అతి వేగంగా నడపటం వల్ల పాఠశాల విద్యార్థులపై దూసుకెళ్లా యి.ఈ నెల 4న జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ నార్పల కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన పాత్రికేయుల సమావేశం లో స్పీడు బ్రేకర్ల విషయంపై విజ్ఞప్తి చేయగా 24 గంటల వ్యవధిలోనే సంబంధిత అధికారులను పంపి సమస్య పరిష్కరిస్తామని హామీయిచ్చారు.అయితే 24 రోజులు గడుస్తున్నా సమష్య పరిస్కారం కాలేదు.ఈ రహదారిలో 5 కళాశాలలు ఉన్నాయి.? ఈ రహదారిలో ఉన్న కళాశాలలు ప్రారంభ మరియు ముగింపు సమయాలలో వందల మంది విద్యార్థిణి, విద్యార్థులు ఈ రోడ్డుపైనే గమ్యస్థానం చేరుకోవలసిందే.అయితే ఈ రోడ్డు పైనే ఎక్కువగా వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది.దీంతో వాహనాలనుండి తప్పించుకొని గమ్యస్తానాలకు చేరటానికి విద్యార్థులు,మండల ప్రజలు బిక్కు బిక్కు మంటున్నారు.ఇప్పటికే ఈ ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ప్రాణాలు వదిలారు.మరో ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించాల్సి ఉంది.ఈ విషయంపై నార్పల ప్రజలు పలు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.ప్రజల ప్రాణాలు పోతున్న పట్టించుకోరా...? అని అధికారులను ప్రశ్నిస్తున్నారు.

# సుంకులమ్మ మహోత్సవానికి హాజరైన ముంటి మడుగు కేశవరెడ్డి



టిడిపి నేతలకు స్వాగతం పలుకుతున్న కల్లుమడి గ్రామస్తులు.



కల్లుమడి సుంకలమ్మను దర్శించుకున్న దృశ్యం

శింగనమల జనవరి 28 ప్రభాతవార్త.

మండల పరిధిలోని కల్లుమడి సుంకులమ్మ దేవర మహోత్సవానికి మంగళవారం గ్రామ తెలుగుదేశం నాయకులు ఆయకట్టు వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ చిట్టి నాయుడు. శశిధర్ నాయుడు ఆహ్వానం మేరకు సింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి లాయర్ ఈశ్వర్ రెడ్డి చితంబరిదొర నిదనవాడ చంద్రాయుడు శిదానంద నాయుడు గుర్రం లక్ష్మీనారాయణ దండు విజయ్ కుమార్ తరిమెలపెద్దిరెడ్డి ఇల్లూరు సుంక వడ్ల రాము సుధాకర్ రెడ్డి దేగల శ్రీనివాసులు మాజీ ఎంపీటీసీ చినరాయుడు ఓబుళపతి మల్లికార్జున శివయ్య కుళ్లాయప్ప లక్షమయ్య వడ్డే రామాంజనేయులు ఎర్రిస్వామి ఓబిలేసు గండే క్రిష్ణమూర్తి బల్ రెడ్డి మోలాలి కొయ్యగూర పెద్దన్న దేగల కిరణ్ దేగల హరీష్ డీలర్ చెన్నయ్య తదితరులు దేవర కార్యక్రమానికి హాజరయ్యారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే అభివృద్ధి సాధ్యం

## ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

బుక్కరాయసముద్రం,జనవరి 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని సిద్ధరాంపురం గ్రామపంచాయితీ ఎస్.కొండాపురం గ్రామంలో 10 లక్షల రూపాయలతో నిర్మించిన సి.సి. రోడ్లను మంగళవారం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే సాధ్యమని పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వం అభివృద్ధి ఎక్కడా చేయలేదని కూటమి ప్రభుత్వ అధికారం చేపట్టి న 8 నెలల కాలంలోనే వేల కోట్ల రూపాయలతో రాష్ట్రంలో సీసీ రోడ్లు మురి కి కాలువలు ఏర్పాటు చేయడమైనదని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలి పారు. తమ సొంత గ్రామపంచాయతీలో కొత్త సిసి రోడ్లను ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పసుపుల శ్రీరామ్ రెడ్డి,ఎంపీపీ దాసరి సునీత, తహసిల్దార్ పుణ్యవతి, తెలుగుదేశం పార్టీ పార్లమెంటు ఉపాధ్యక్షులు హనుమంతరెడ్డి, మండల కన్వీనర్ అశోక్,పొడరాళ్ల రవీంద్ర, ఓబుళపతి,కేసన్న, డీలర్ జింకా శివ, చెదల నారాయణస్వామి తదితర నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మార్తాడులో పశు వైద్య శిబిరం



మర్తాడులో పశువైద్య శిబిరం ఏర్పాటు చేసిన దృశ్యం

గార్లదిన్నె జనవరి 28 ప్రభాతవార్త :

గార్లదిన్నె మండలకేంద్రంలోని మార్తాడు గ్రామ పంచాయతీలో మంగళవారం మండల పశువైద్యాధికారి డాక్టర్ రమేష్ అధ్వర్యంలో పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు..శిబిరంలో 7 గర్భ నిర్ధారణ కేసులు,104 పెద్ద పశువు లకు నులిపురుగుల నివారణ,530 గొర్రెలు మరియు మేకలకు బద్దె పురుగు మరియు ఏలికపాముల నివారణ మందులు,78 దూడలకు నులిపురుగుల నివారణ మందులు,65 పశువులకు బాహ్య పరన్న జీవులు అయిన పిదుదులు మరియు పేలు నివారణ స్ప్రే లు చేపట్టారు...ఈ కార్యక్రమంలో సుబాన్ వెటర్నరీ అసిస్టెంట్,నాగరాజు, తిరుపాల్,సురేంద్ర, రామాంజినేయులు,మైథిలి, స్వరూప, రాఘవ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు..

# స్వయరక్షణ పాఠాలతో బాలికలకు భరోసా : సీడీపీఓ భారతీ

నార్పల,జనవరి 28 ప్రభాతవార్త: నార్పల మండలంలో గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో స్వయరక్షణ అంశంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సిడిపిఓ భారతి నేతృత్వం వహించారు. బాలికలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సామాజిక సవాళ్లకు ధైర్యంగా ఎదురొడ్డి తమ భవిష్యత్తును ఆనందమయం చేసుకునేందుకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం అని అన్నారు.జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ ఆదేశాల మేరకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో స్వయరక్షణ పాఠాలు,వ్యూహాలు గురించి చర్చించారు.ప్రతి బాలిక తమ హక్కులపై అవగాహన కలిగి, ధైర్యంతో ఆత్మరక్షణ చర్యలు అనుసరించాలని సిడిపిఓ భారతి సూచించారు.ఈ సందర్భంగా,బాలికలు చదువులో ముందుండి ఉన్నత శిఖరాలను సాధించాలని,వ్యక్తిత్వ వికాసంతో పాటు రక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ప్రేరణ కల్పించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ జి.బాలప్ప, మహిళా పోలీస్ అరుణ శ్రీ, చైల్డ్ హెల్ప్ లైన్ ప్రతినిధి సురేష్ కుమార్,డీఎస్సీ శాంతమ్మ,టీమ్2 ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ లావణ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్లు మధుమాలిని,సునాలిని, ఎంఈఓ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇస్తామా విజయవంతం చేసిన స్థల దాతలకు ముస్లిం సోదరుల ఘన సన్మానం.

నార్పల జనవరి 28 ప్రభాతవార్త: నార్పల మండలంలో జనవరి 18,19 వ తేదీల్లో జరిగిన జిల్లా స్థాయి ఇస్తామా నిర్వహణకు సహకరించిన స్థల దాతలు ఆకుల బాబు,ఆకుల కిషోర్ ని ముస్లిం సోదరులు ఘనంగా సన్మానించారు. మంగళవారం ఈద్గా మజీద్ మైదానంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రతినిధి అమీర్ భాష శాలువాలు కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా అమీర్ భాష మాట్లాడుతూ,12 ఏళ్ల తర్వాత నార్పలలో ఇస్తామా నిర్వహించడాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం ఆకుల బాబు మాట్లాడుతూ,"మా కుటుంబం ముస్లిం సోదరులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ,అవసరమైన అన్ని విధాలుగా సహకరిస్తుందని,ఈ గుర్తింపును అందించడం మాకు గర్వకారణం," అన్నారు.ఈ కార్యక్రమంలో ఆకుల బాబు,ఆకుల కిషోర్‌తో పాటు సీఐ కౌలుట్లయ్య,ఎస్సై సాగర్‌లను సన్మానించి అనంతరం విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు.ముస్లిం పెద్దలు, యువకులు,టిడిపి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కల్లుమడి ఓబిరెడ్డిని పరామర్శించిన ముంటిమడుగు కేశవరెడ్డి

శింగనమల జనవరి 28 ప్రభాతవార్త. కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో కిమ్స్ సవీరా హాస్పిటల్ లో అడ్మిట్ అయి చికిత్స అనంతరం కల్లుమడిగ్రామానికి వచ్చిన టిడిపి నాయకుడు కే. ఓబిరెడ్డి ని విషయం తెలుసుకున్న టిడిపి నాయకుడు ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటి మడుగు ఈరోజు గ్రామలోని అయన ఇంటికీ వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో దేగల కృష్ణమూర్తి తదితర అనుచరులు పాల్గొన్నారు.

# ఉత్తమ డి ఈ కి శుభాకాంక్షలు తెలిపిన జింక సూర్యనారాయణ.



డి ఈ లక్ష్మినారాయణకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం.

అనంతపురం రూరల్ జనవరి 28 ప్రభాతవార్త : పంచాయతీరాజ్ శాఖ డివిజన్ వన్ లో బిజీగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మీనారాయణకు ఉత్తమ డి ఈ గా కలెక్టర్ స్నేహితుల మీదగా అవార్డు అందుకున్న ఆయన చాంబర్ మంగళవారం రూరల్ మండల టిడిపి కన్వీ నర్ జింక సూర్యనారాయణ, జేఈ ఆదిశేషులనాయుడు కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రభుత్వానికి ధన్యవాదాలు : కౌన్సిలర్ రాఘవేంద్ర అధికారికంగా ఆత్మార్పణ దినోత్సవం

హిందూపురం జనవరి 28 ప్రభాతవార్త

ఆర్యవైశ్య కులస్తుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు జీవో జారీ చేయడంపై స్థానిక ఆర్యవైశ్య సంఘం యువ నాయకుడు, మున్సిపల్ కౌన్సిలర్ రాఘవేంద్ర రాష్ట్ర లోని ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఏటా మాఘ శుద్ధ విదియ తిథి నాడు శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం, అదే రోజు అమ్మ వారు జగన్మాతగా ఆవిర్భవించినందున రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్న ఆర్యవైశ్య కులస్తుల చిరకాల వాంఛను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెరవేర్చారని హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు అదేవిధంగా దీనికోసం కృషిచేసిన ఆర్యవైశ్య సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డి. రాకేష్ కు హిందూపురం ఆర్యవైశ్యుల తరఫున రఘునాథ్ ధన్యవాదాలు తెలిపారు.

**CHANGE OF NAME**

I, **Shaik Shinaj** (Old Name) W/o. Shaik Mahaboob Basha, Residing at D.No. 9/134-A, Sofia Street, Guntakal - 515 801, Anantapur Dist. I have changed my name from Shaik Shinaj (Old Name) to **SHAIK SHAINAJ** (New Name) for all my future purposes

